గౌహతికి సమీపంలో గల ఛోర్‌జార్ విమానదళ కేంద్రంలో జాఫరీ పనిచేస్తుండే వాడు. అతడిని పోయిన నెల వైమానిక దళానికి చెందిన భద్రతా విభాగంవారు అరెస్టు చేశారు. తరువాత ఈ నెల 15వ తేదీన అతడిని పోలీసులకు అప్పగించారు.

అధికార రహస్యాల చట్టంలోని 3వ అధికరణ (గూఢచారి నేరం) 5వ అధికరణ (తప్పుదారిలో సమాచారం చేరవేయటం) కింద అతడిపై నేరారోపణ జరిగింది. మేజిస్ట్రేటు ఎదుట హాజరుపరిచారు.

అతడికి మేజిస్ట్రేటు జామీను నిరాకరించారు. కస్టడీలో ఉంచాలని ఆదేశించారు.

అతడిని పోలీసులకు అప్పజెప్పేముందు అతడిపై వైమానిక దళం నిబంధనల క్రింద నేరారోపణ చేశారు.

అధికార రహస్యాల చట్టం ప్రకారం అతడికి 14 సంవత్సరాలు జైలు శిక్ష విధించవచ్చు.

సంపాదనాపరులు లేని కుటుంబాల్లో వారికి ఉద్యోగాల్లో ప్రాధాన్యత

రాష్ట్ర ప్రభుత్వం పథకం

హైదరాబాద్, మే 27 : కుటుంబంలో సంపాదనాపరుడైన వ్యక్తి లేనప్పుడు, అటువంటి కుటుంబాలనుండి ఉద్యోగాలకోసం దరఖాస్తు పెట్టుకునేవారికి ఉద్యోగాలలో ప్రాధాన్యత యిచ్చే పథకాన్ని జూన్ 1వ తేదీ నుండి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాద్ నగరంలో ప్రయోగాత్మకంగా అమలు జరుపుతున్నట్లు నిన్న జారీచేసిన ఒక పత్రికా ప్రకటనలో ప్రకటించారు.

అలాగే ఆస్తిపాస్తులు లేని వ్యక్తులు, ఉద్యోగాలకోసం దరఖాస్తుచేసి తాము చిరకాలం నుండి నిరుద్యోగంతో బాధపడుతున్నట్లు ధ్రువీకరించే సర్టిఫికేట్లు తీసుకువస్తే అటువంటి వారికి ఉద్యోగాల విషయంలో ప్రాధాన్యత యివ్వబడుతుందని కూడా ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

—:o:—

రాజకీయ వైఖరిపై ఎస్.ఎస్.పి., పి.ఎస్.పి. నాయకుల విభేదాలు

న్యూఢిల్లీ, మే 27: రాజకీయ విధానం పట్లనూ, మిత్రమ మంత్రి వర్గాల విషయంలో అనుసరించవలసిన వైఖరి పట్లనూ ప్రజా సోషలిస్టు పార్టీ, సంయుక్త సోషలిస్టు పార్టీల అగ్ర నాయకులు ఇప్పటు జరుపుతున్న చర్చలలో అంగీకారం కుదరలేదు.

రెండు పార్టీల విధానం విషయంలో ఈ నాయకులు చర్చలు జరుపుతున్నారు. తమ తమ పార్టీ సభ్యులతో సమాలోచనలు జరపటానికి ఇరు పార్టీల నాయకులు నిర్ణయించారు.

దక్షిణాది రాష్ట్రాలలో ఉక్కు కర్మాగారాలు

స్థలనిర్ణయంపై మంత్రి సమాధానం

న్యూఢిల్లీ, మే 27 : దక్షిణాదిలో నెలకొల్పనున్న ఉక్కు కర్మాగారాల స్థల నిర్ణయాలు గురించి, కేంద్ర ఉక్కు, గనుల శాఖ సహాయ మంత్రి శ్రీ షానవాజ్‌ఖాన్ శ్రీ ఎమ్. రాజంగంకు వ్రాత పూర్వకంగా ఇచ్చిన సమాధానం గూర్చి ఈ రోజు లోక్‌సభలో చెప్పారు.

బళ్ళారి—హాస్పెట రైల్వే మార్గంలో మధ్యలో గల పేలం పట్టణంకు 14 కిలో మీటర్ల పడమరగా 'టోరనగల్' వద్ద కలకం జామత్తి కొండల దగ్గరగా ఒక కర్మాగారం, విశాఖపట్నంకు 25 కిలో మీటర్ల దక్షిణంగా గల బాలచెరువుపట్టు ఒకటి, నెలకొల్పుటకు నిర్ణయించుకున్నట్లుగా ఆయన తెలియజేశారు.

స్థల నిర్ణాయక సంఘంవారి సిఫారసుల మేరకు స్థల నిర్ణయం జరిగింది. ప్రాజెక్టు ప్రాంతాన్ని నిర్ధారణ చేశారని, భూమి స్వాధీన కార్యక్రమం ప్రారంభమయిందని కూడ ఆయన పేర్కొన్నారు.

నెలకొల్పుటకు కావలసిన అవకాశాలపై నివేదికలు తయారవుతున్న దశలో, ప్రాజెక్టులు ఎప్పటినుంచి ప్రారంభిస్తారన్నది చెప్పడం అసాధ్యమన్నారు.

—o—

కలవచర్లలో దొమ్మీ : రు. 30వేలు అపహరణ

నిడదవోలు, మే 27 : కొవ్వూరు తాలూకా కలవచర్ల గ్రామములో ఈ 23 వ తారీఖు రాత్రి సుమారు 40 మంది వ్యక్తుల వరకు వేషములు ధరించి ముసుగు వేషములతో నిద్రించుచున్న వ్యక్తులను మంచములకు బంధించి అన్నదమ్ముల రెండు ఇండ్లను కొల్లకొట్టి రెండిండ్లను నానా బీభత్సము చేశారు. గృహ యజమానులు ఎదురొడ్డగా వారిని కర్రలతో బాదబాది నానాహింసలు పెట్టి వెండి నగలు తాళి బొట్లతో సహా అపహరించినట్లు తెలియుచున్నది. నగదు దోపిడి చేసిన సొమ్ము రు. 30 వేల వరకు ఉండవచ్చునని అంచనా ఇది కాక కొన్నివేల రూపాయల విలువైన నగలను కూడా దొంగిలించినట్లు తెలియుచున్నది. దోపిడీదారుల విషయమై దర్యాప్తు జరుగుతున్నది.

సంజీవరెడ్డి చర్యపై నిజలింగప్ప తీవ్ర విమర్శ

ధార్వార్, మే 27 : నాయకత్వాన్ని యువకులకు అధీనం చేయడం పట్ల తమ పార్టీ ఎంతో ఆసక్తితో ఉన్నదని సంస్థా కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నేడు చెప్పారు.

శ్రీ నిజలింగప్ప ఇక్కడ విశ్రాంతి తీసుకుంటున్నారు. యువకులు పైకి రాకుండా వృద్ధ నాయకులు అడ్డుకుంటున్నారని శ్రీ సంజీవరెడ్డి చేసిన ఆరోపణపై శ్రీ నిజలింగప్ప వ్యాఖ్యానిస్తూ పై విధంగా చెప్పారు.

పార్టీ కార్యవర్గంలో యువకులను నియమించవలసినదిగా కొత్త అధ్యక్షుడు శ్రీ సాదిక్ అలీని వృద్ధ నాయకులు కోరారని ఆయన పత్రికల వారితో చెప్పారు.

వృద్ధ నాయకులపై తప్పు పెట్టడం ఇప్పుడొక ఫాషన్ అయిపోయిందనీ, పార్టీ నుంచి తప్పుకో దలచినవారు బహుశా తమ అవిధేయతను, క్రమ శిక్షణారాహిత్యాన్ని కప్పిపుచ్చుకొనడానికి ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని శ్రీ నిజలింగప్ప చెప్పారు.

సంస్థా కాంగ్రెసు నుంచి వైదొలగ దలచినవారిని హుందాగా, మర్యాదగా వెళ్ళి పోవలసిందని ఆయన కోరారు. కార్యవర్గం నుంచి గత మంగళవారం నాడు శ్రీ సంజీవరెడ్డి రాజీనామా ఇవ్వడంపై ఆయన ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు.

రెండు కాంగ్రెసు పార్టీల సమ్మేళనాన్ని శ్రీ నిజలింగప్ప వ్యతిరేకిస్తూ, తాము ఒంటరిగానే ఉండగలమని, క్రమ శిక్షణ పట్ల గౌరవం లేని వారితో తమకు సంబంధం లేదనీ చెప్పారు. కొత్తపార్టీని ఏర్పాటు చేయాలన్న శ్రీ సంజీవరెడ్డి సూచనను చిలిపిచేష్టగా తెలివితక్కువ పని అని శ్రీ నిజలింగప్ప వ్యాఖ్యానించారు.

సేవా భావం ఇలాంటి ఉద్దేశాలకు కారణం కాదనీ, అధికారానికి, శాసన సభా సభ్యత్వానికి ప్రాకులాడడమే కారణమనీ అన్నారు.

బొంబాయి పి. బి. సి. సి. తీర్మానం పూర్తిగా నిర్మాణాత్మకమైనదంటూ, తమ పార్టీకి మంచి భవిష్యత్తు ఉన్నదనే తమ విశ్వాసమన్నారు. దేశవ్యాప్తంగా తమ పార్టీకి దీక్షతో పనిచేసే మంచి కార్యకర్తలు ఉన్నారని శ్రీ నిజలింగప్ప చెప్పారు.

పాట్నా, మే 27 : బీహార్ రాజధానినగరం పాట్నాను ఇకనుంచి పోలీసు నిర్బంధంగా వ్యవహరించాలని రాష్ట్ర మంత్రివర్గం నిన్న నిర్ణయించింది.

అవసరమైతే సేనల తరలింపు

లోక్‌సభలో తరువాయి

పి. ఎస్. పి. సభ్యుడు శ్రీ సమర్‌గుహా చేశారు.

బాంగ్లాదేశ్‌ను గుర్తించడంలో తాము ఎవరికంటే తక్కువ కాదని, అవసరమైన చర్యలు తీసుకుంటామని, ప్రధాని ఈ విషయం స్పష్టం చేశారని మంత్రి శ్రీ కె. సి. పంత్ పేర్కొన్నారు.

జాతి ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని విషయం మంచి చెడులపై నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని రాజ్యసభలో మంత్రి శ్రీ మీర్జా సమాధానం చెప్పారు. తొందరపాటుగా పరిణమించే చర్యలేవీ తీసుకోమన్నారు.

సైన్యాలను ఉపయోగించాలని లోక్‌సభ, రాజ్యసభలలో జరిగిన చర్చలలో పాల్గొన్న సభ్యులు చాలామంది కోరారు.

శ్రీ ఎ. బి. వాజపేయ్, శ్రీ ముక్తియార్ సింగ్‌మలిక్ (జ. సం.) శ్రీ సమర్‌గుహ (పి. ఎస్. పి.) శ్రీ కె. మధుకర్ (మి. క.), శ్రీ పి. వెంకటసుబ్బయ్య (కొ. కాం.), శ్రీ ఎం. కె. మెహతా (స్వ.), శ్రీ ఎస్. ఆర్. మునిస్వామి (సం. కాం.), శ్రీ జగదీశ్‌ప్రసాద్‌మాథూర్ (జ. సం.) శ్రీ చిత్తబసు (ఫా. బ్లా.) లు చర్చలో పాల్గొన్నవారిలో ఉన్నారు.

పాకిస్తాన్ దాడులకు గురయిన గస్తీ స్థావరాలకు బలాలను పటిష్ఠత కోసం పంపడం జరుగలేదని శ్రీ మాలిక్ చెప్పారు. పోరాటం జరుగుతున్నప్పుడు మే 24 రాత్రి ఏమి జరిగిందో దర్యాప్తు చేయించారా అని ఆయన ప్రశ్నించారు.

సేతర్కండి గస్తీ కేంద్రానికి దళాలను పంపడం జరిగిందని శ్రీ పంత్ చెప్పారు. తిరిగి దాడి చేసి ఆ గస్తీ కేంద్రాన్ని స్వాధీన పరచుకోవడం జరిగిందన్నారు. పోరు సందర్భముగా ఒక పాకిస్తానీయుని అరెస్టు అయినా రన్నారు.

ప్రభుత్వం తన పిరికి వైఖరిని వదనాడా అని శ్రీ గుహ చెప్పారు. రక్షణ మంత్రి ఆడంబరంగా ఉపన్యాసాలు చేస్తున్నా భారత దేశంపై పాకిస్తాన్ కొత్త దురాక్రమణ చేసిందన్నారు.

సరిహద్దు సంఘటనలు భారత్, బంగ్లాదేశ్‌లపై చేసిన దురాక్రమణగా ఆయన పేర్కొన్నారు. పాకిస్తాన్ దురాక్రమణను భారత్ దురాక్రమణగా ప్రకటించాలన్నారు.

1950 లో నెహ్రూ చేసిన విధంగా పాకిస్తాన్‌కు ఒక నిర్ణయంగల అల్టిమేటమ్‌ను ఇవ్వాలన్నారు. పాకిస్తాన్ చర్యలు ప్రకటన చేయకుండా జరిపే యుద్ధంవంటివని శ్రీ వాజపాయ్ పేర్కొన్నారు. ప్రజలను చంపుతున్నారన్నారు. సైన్యాన్ని ఎందుకు వినియోగించడం లేదో తమకు అవగతం కావడం లేదన్నారు.

బంగ్లాదేశ్ పూర్తిగా పాకిస్తాన్ అదుపులో ఉందని ప్రపంచ రాజ్యాలను నమ్మించే ప్రలోభం పుట్టించడానికి పాకిస్తాన్ సరిహద్దులలో స్వల్ప తగాదాలను లేవనెత్తుతోందని అని శ్రీ వెంకట సుబ్బయ్య ప్రశ్నించారు. లేక సరిహద్దులలో పాకిస్తాన్ సేనలు చేరడం ఫలితమా అని ఆయన ప్రశ్నించారు.

పాకిస్తాన్ సరిహద్దులలో సేనలను మోహరించిందనే మాటను చెప్పలేనని శ్రీ పంత్ అన్నారు.

పాకిస్తాన్ విడవను ఎట్టకేలకు సరిహద్దు భద్రతా దళాలు పటిష్ఠంగా ఉన్నాయా అని రాజ్యసభలో శ్రీ ఎం. కె. మెహతా స్వ. అడిగారు.

సైన్యాలకు అప్పగించడం వాంఛనీయం కాదా అని అన్నారు. పాకిస్తాన్ గూఢచారులు దేశంలో తిరుగుతున్నారని ఆయన ప్రభుత్వానికి వివరించారు.

అనేక మంది గూఢచారులను అరెస్టు చేయడం జరిగిందని శ్రీ మీర్జా ఆయనకు చెప్పారు. సరిహద్దులపై గట్టి నిఘా ఉంచడం జరిగిందన్నారు. అందువల్ల అలాంటి వ్యక్తుల అనేక మందిని అరెస్టు చేయడం జరిగిందన్నారు.

సుతార్కండి మే 24 న ఎందుకు చేరడంలో ఎందుకు జాప్యం జరిగిందని శ్రీ ఎస్. ఎస్. భండారి జ. సం. ప్రశ్నించారు.

అవి అవుట్‌పోస్టు అని పాకిస్తాన్ సైన్యాలు గట్టి బలంతో దాడి చేశారని శ్రీ మీర్జా చెప్పారు. కొద్ది గంటలసేపు మన జవానులు సవాల్ను ఎదుర్కొన్నారని తరువాత అదనపు బలాలను పంపడం జరిగిందని పాకిస్తాన్ సైన్యాలను తిప్పి కొట్టడం జరిగిందని చెప్పారు.

బంగ్లాదేశ్ స్వాతంత్ర్యం ప్రకటించినా పాకిస్తాన్ సైన్యాలు అక్కడ అక్రమంగా ఉన్నాయని శ్రీ నేన్ మురహరి (ఎస్.ఎస్.పి.) అన్నారు. భారతసైన్యాలు శత్రు సైన్యాలతో పోరుసాగించవచ్చునన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తపరచారు.

బంగ్లాదేశ్‌ను గుర్తించడంపై ప్రభుత్వ అభిప్రాయాలను పెక్కుసార్లు ప్రధాని విస్పష్టంగా తెలియజేసి ఉన్నారని శ్రీ మీర్జా అన్నారు.

తూర్పు పాకిస్తాన్ పరిస్థితిపై సహనం : భారత్, పాకిస్తాన్ దేశాలకు అమెరికా సలహా

వాషింగ్టన్, మే 27 : తూర్పు బెంగాల్ పరిస్థితిపై సహనంతో వ్యవహరించవలసినదిగా భారత, పాకిస్తాన్‌లను తాము ఆంతరంగికంగా కోరినట్లు అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి చెప్పారు.

భారత ఉపఖండంపై దురదృష్టకరమైన ఫలితాలు కలిగించే ఎలాంటి చర్యలకు గాని, ప్రకటనలకు గాని దిగరాదని ఉభయ ప్రభుత్వాలకు తాము ఆంతరంగికంగా సూచించామని ఆయన చెప్పారు.

తూర్పు పాకిస్తాన్‌లోని పరిస్థితి ప్రాథమికంగా పాకిస్తాన్ ఆంతరంగిక రాజకీయ వ్యవహారమని అమెరికా భావిస్తున్నదని చెప్పారు.

తూర్పు బెంగాల్‌లో ఉద్రిక్తతను తగ్గించడానికి పాకిస్తాన్‌పై ఒత్తిడి చేయమని ప్రపంచ దేశాలకు శ్రీమతి ఇందిరాగాంధి చేసిన విజ్ఞప్తిపై ఆయన ఎలాంటి వ్యాఖ్య చేయలేదు.

అగ్రరాజ్యాలు జోక్యం చేసికోవాలనీ, ప్రస్తుత పరిస్థితి ఆగ్నేయ ఆసియా శాంతికి, భద్రతకు ప్రమాదకరంగా ఉన్నదనీ శ్రీమతి గాంధి చేసిన ప్రకటనపై వ్యాఖ్యానించ వలసినదిగా కోరగా, తూర్పు పాకిస్తాన్‌లోని పరిస్థితిపట్ల తాము ఆందోళన చెందుతున్నామనీ, కాని ప్రాథమికంగా అదిపాకిస్తాన్ ఆంతరంగిక వ్యవహారమనే తమ ప్రభుత్వం భావిస్తున్నదని విదేశాంగ శాఖ ప్రతినిధి శ్రీ బ్రే అన్నారు.

శరణార్థులపై నిర్బంధాలు

శిబిరాలలో ఉన్న బంగ్లాదేశ్ శరణార్థుల సంచారంపై అధికారులు నిర్బంధాలను విధించినట్లు పశ్చిమ బెంగాల్ శరణార్థుల సహాయ చర్యల శాఖ మంత్రి శ్రీ ఆనంద మోహన్ బిశ్వాస్ నిన్న కలకత్తాలో వెల్లడించారు.

శరణార్థులు బయటకు వెళ్ళదలచినప్పుడు శిబిరాల నిర్వహణాధికారి అనుమతిని పొందాలనీ, పైగా వారు తిరిగి నిర్ణీత కాలంలో రావలసి ఉన్నదనీ ఆయన చెప్పారు.

బంధువులతోను, మిత్రులతోను ఉన్న శరణార్థులు కూడా నమోదు చేయించుకోవాలనీ, తమ తమ ప్రాంతాలలోని శరణార్థుల జాబితాను తయారు చేయవలసినదిగా అంచల్ ప్రధాన్‌లను, గ్రామ సభల అధిపతులను ఆదేశించారని మంత్రి తెలిపారు.

—:o:—

శీలం శంకించి భార్య, బిడ్డల హత్య

బొంబాయి హోటల్ గదిలో మృత దేహాలు

బొంబాయి, మే 27: నౌకా నిర్మాణ కేంద్రంలో పనిచేస్తున్న ఒక గుమాస్తాకోసం నగర పోలీసులు విస్తృత గాలింపు చర్యలు ప్రారంభించారు. ఇతడు నగరంలోని ఒక హోటల్‌లో ఒక గది తీసుకుని అందులో అతని భార్య, 9 నెలల పసిబిడ్డతోను వున్నాడు.

ఆ గదిలో ఆ ఇద్దరి మృతదేహాలు వుండటంతో, హోటల్ యజమానుల ఫిర్యాదుపై పోలీసులు ఆ గుమాస్తా కోసం గాలిస్తున్నారు.

తన భార్య తనకు నమ్మకంగా ఉండటం లేదని భావించి భార్యను చంటి పిల్లను చంపినట్లుగా, కనిపించకుండా ఉన్న ఆగుమాస్తా వ్రాసిన ఉత్తరాన్ని పోలీసులు ఆ గదిలో కనుగొన్నట్లు, సహాయ పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్. ఎస్. రాజశేఖర్ చెప్పారు.

ఆ స్త్రీ శరీరానికి కత్తిపోట్లు ఉన్నాయి. చంటిపిల్లను పీక పిసికి చంపినట్లుగా వుంది.

విమానంలో 'బాంబ్' పెట్టినట్లు బెదిరింపుతో 4 లక్షలు వసూలు

సిడ్నీ, మే 27 : ఆస్ట్రేలియా పౌర విమానయాన సంస్థ క్వాంటాస్‌కు చెందిన ఒక విమానంలో బాంబ్ పెట్టానని బెదిరించి ఒక వ్యక్తి అధికారుల వద్ద 5 లక్షల ఆస్ట్రేలియన్ డాలర్లు వసూలు చేసి పారిపోయిన విచిత్రమైన ఉదంతం నిన్న జరిగింది.

హాంగ్‌కాంగ్‌కు పోతూవున్న విమానంలో 128 మంది ప్రయాణీకుల ప్రాణాలకు ముప్పు కాగల బాంబ్ ఒకటి పెట్టానని గుర్తు తెలియని వ్యక్తి ఒకరు విమానాశ్రయానికి ఫోన్ చేశాడు. ఆ బాంబ్ చాలా రహస్యమైన స్థలంలో పెట్టాననీ, అది కొంతఎత్తుకు విమానం పోగానే ప్రేలిపోతుందని ఈ వ్యక్తి ఫోన్ చేశాడు. విమానంలో తాను పెట్టిన బాంబు లాంటిదే మరో బాంబ్‌ను విమానాశ్రయంలోనే అంతర్జాతీయ టెర్మినల్ వద్ద గల పెట్టెలో పెట్టానని, కావాలంటే చూసుకోమని కూడా చెప్పాడు. అధికారులు ఆ పెట్టె చూశారు. అందులో కొంత ఎత్తుకు పోగానే ధ్వంసం చేయగల అది ప్రేలిపోయే బాంబ్ ఉన్నది. 128 మంది ప్రయాణీకుల ప్రాణాలను కాపాడుకోవాలంటే విమానంలో కూడా యిదే నమూనా బాంబ్‌ను విమానంలో ఎక్కడ దాచింది చెప్పటానికి తనకు 5 లక్షల ఆస్ట్రేలియన్ డాలర్లు ఇవ్వమని ఆ వ్యక్తి ఫోన్‌లో చెప్పాడు. ఈ సొమ్ము మొత్తం నగదు రూపంలో సీలు చూట్‌కేసులలో పెట్టి యివ్వమన్నాడు. అధికారులు విమానం పైలట్‌కు హెచ్చరిక చెప్పి విమానమంతా గాలించారు. కాని బాంబ్ జాడ తెలియరాలేదు. కాని టెలిఫోన్‌లు చేస్తున్న వ్యక్తి ఆదే పనిగా ఫోన్‌లు చేసి ఆ బాంబ్‌ను ఏ విధంగా కనుగొని ప్రేలిపోకుండా ఆపేదీ తెలియ జేస్తానని, తాను కోరిన సొమ్ము ఒక చిన్న ట్రక్కులో వచ్చిన మనిషికి యివ్వమని ఆదేశించాడు. సొమ్ము అందిన తరువాత మళ్ళీ ఫోన్‌చేసి అసలు వ్యక్తి విమానంలో బాంబు లేదు అని చెప్పాడు.

విమాన సంస్థ మానేజరు మొత్తం రూపాయలలో 375000 విలువ మేరకు ఆస్ట్రేలియన్ డాలర్లు చెల్లించిన తరువాత, ఫోన్‌లో బ్రవున్ అని పేరు చెప్పుకున్న వ్యక్తి కోసం, అతని అనుచరుని కోసం పోలీసులు గాలింపు ప్రారంభించారు. 9 గంటలసేపు విమానంలో ఉన్నవారి ప్రాణాల్ని కడుబట్టించిన యీ వింత మోసగాడు బ్రవున్ ఆస్ట్రేలియా యాసలో మాట్లాడాడని, సొమ్ము తీసుకుని పారిపోయిన వ్యక్తి ఇంగ్లీషుదేశపు యాస మాట్లాడాడని విమాన సంస్థ మానేజర్ చెప్పారు. సొమ్ము తీసుకుపారిపోయిన ట్రక్కు మాత్రం రోడ్డుమీద వదలివేయబడి దొరికింది గాని దొంగల జాడలేదు.

భారత భద్రతాదళాలపై దాడిలో 120 మంది పాక్ సైనికుల హతం

తూర్పు సరిహద్దులో గత రెండు రోజుల్లో సంఘటన : భారత ప్రకటన

11 మంది సైనికులుసహా 30 మంది మృతి

షిల్లాంగ్, మే 27:

గత రెండు రోజుల్లో అస్సాం, మేఘాలయ—తూర్పుబెంగాల్ సరిహద్దు పొడవునా జరిగిన సంఘర్షణలలో ఆత్మరక్షణకోసం ఎదురు కాల్పులు జరిపిన భారతీయ సరిహద్దు భద్రతాదళంవారి చేతుల్లో కనీసం 120 మందిపాకిస్తానీ సైనికులు మరణించారు.

సూతార్‌కండి, జోరాపట్నా, లాతుకాదాల్వా, హారా వై పోసిపేట్‌ల వద్ద భారతీయ భూభాగంలోనికి చొచ్చుకుని రావడానికి పాకిస్తానీ సైన్యం గత సోమవారంనాడు ప్రయత్నం చేసి దరిమిలా సరిహద్దు పొడవునా పెద్ద ఎత్తున అడపాదడపా కాల్పులు నిర్వహించారు.

పాకిస్తానీ సైనికులు మరతుపాకుల తోను శతఘ్నులతోనూ కాల్పులు జరిపినపుడు మరణించిన 30 మంది భారతీయులలో 11 మంది సరిహద్దు భద్రతా సైనికులు కూడా ఉన్నారు. 43 మంది భారతీయులు ఈ కాల్పుల వల్ల గాయపడ్డారు.

దాలాపాడ్ల పాకిస్తానీ సైనికులు నిన్న ఒక భారతీయ సైనిక అధికారిని ఒక సైనికుని జోరాపట్నాలో నల్గురు భారత జవానులను అపహరించుకొని పోయారు. గత అర్ధరాత్రి దాటిన తరువాత పాకిస్తానీ సైనికులు మేఘాలయలోని డావ్‌కీడ్గుగల భారతీయ సరిహద్దు చౌకీపై దాడి జరిపారు. భారతీయ భద్రతాదళం సమర్థనీయంగా ఎదురు కాల్పులు జరిపింది. పాకిస్తానీయులు అపారమైన మందుగుండును వదిలిపెట్టి పారిపోయారు. ఈ దాడిలో ఒక వ్యక్తి మరణించాడు. అనేకమంది గాయపడ్డారు.

తూర్పుబెంగాల్ ఉత్తర సరిహద్దు (620 మైళ్ళు) పొడవునా పాకిస్తానీ దళాలు పెక్కు చోట్ల తగు సంఖ్యలో సమీకృతమవుతున్నట్లు నేటి రాత్రి వార్తలు అందాయి. సిల్హెట్, మైమెన్‌సింగ్ రంగాలలో ఇది ఎక్కువగా ఉన్నది.

నాగపట్టణంలో స్వల్పంగా భూకంపం

నాగపట్టణం, మే 27 : నిన్న సాయంత్రం 4.15 గంటలకు నాగపట్టణంలో కొద్దిగా భూమి కంపించింది. అయితే నష్టం ఏమీ సంభవించలేదని తెలుస్తున్నది.

—:o:—

కర్నూలు, మే 27: ఇక్కడకు 25 మైళ్ళ దూరంలో గల గోరంట్లలో నిన్న యిరువర్గాల మధ్య కొట్లాట జరిగింది. తుపాకులు ఉపయోగించారు. ఒక నాటుబాంబు కూడా విసిరారు. ఇద్దరికి గాయాలయినాయి. వారిని ఆసుపత్రిలో చేర్చారు. పోలీసు సిబ్బందీ సూపరింటెండెంట్ దర్యాప్తు సాగిస్తున్నారు. (ప్ర. వి.)

చెన్నారెడ్డి ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, మే 27 : తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షులు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి, ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధితో తెలంగాణా భవిష్యత్తు గురించి చర్చలు జరిపేందుకు నిన్న రాత్రి ఇక్కడకు వచ్చారు.

శ్రీ చెన్నారెడ్డి నేడు తెలంగాణా ఎం. పి. లతో సమాలోచనలు జరుపుతారు.

వేతనాల స్తంభన, సమ్మెలపై చట్టరీత్యా నిషేధం ఉండదు

ప్రభుత్వ కొత్త కార్మిక విధానంపై లోక్‌సభలో ఖాదిల్కర్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మే 27:

వేతనాల స్తంభన గాని, సమ్మెలను చట్టరీత్యా నిషేధించడంగాని ప్రభుత్వ కొత్త కార్మిక విధానం కాదని నేడు లోక్‌సభలో కార్మిక, పునరావాస శాఖా మంత్రి శ్రీ ఖాదిల్కర్ స్పష్టం చేశారు.

సభ్యులు అడిగిన ప్రశ్నల పరంపరకు శ్రీ ఖాదిల్కర్ పై విధంగా జవాబు ఇచ్చారు. అత్యవసర వస్తువుల ధరలు పెరిగినందున సమ్మెలపై నిర్బంధాలను విధించడం జరగదన్న హామీ ఇవ్వాలని శ్రీ భోగేంద్రఝా ప్రభృతులు కోరారు.

వేతనాల స్తంభన ఉండదని హామీ ఇవ్వాలని శ్రీ ఎస్. ఎం. బెనర్జి కోరారు.

వేతనాలకు సంబంధించిన ప్రశ్నకు శ్రీ ఖాదిల్కర్ సమాధానమిస్తూ వేతనాలను ఉత్పత్తితో ముడిపెట్టడానికి అనువైన పరిస్థితులను కలుగజేయాలని ప్రభుత్వం భావిస్తున్నదన్నారు.

సమ్మెల నిరోధానికి సంబంధించి వివరిస్తూ సమ్మెలను చట్టరీత్యా నిషేధించే ప్రశ్న లేదనీ, కాని అసలు సమ్మెల అవసరం లేని పరిస్థితులను కలుగచేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయనీ, చెప్పారు. సమ్మె అవసరం లేని ఆర్థిక వ్యవస్థను తీసుకురావాలని భావిస్తున్నామని చెప్పారు.

ప్రభుత్వం ఇటీవల ఏర్పాటు చేసిన కార్మిక నాయకుల సమావేశానికి సంబంధించిన ప్రశ్నలకు శ్రీ ఖాదిల్కర్ సమాధానమిస్తూ, కార్మిక సంఘాలకు గుర్తింపు సూత్రాలను గురించి చర్చ జరిగిందనీ, కాని సంఘాల బలాన్ని నిర్ణయించడానికి రహస్య వోటింగు పద్ధతి అనుసరించాలా, లేక ప్రస్తుతం మాదిరిగా సభ్యత్వాలను తనిఖీ చేయడమా అనే విషయంపై విభిన్నాభిప్రాయాలు వ్యక్తమైనవని చెప్పారు. ఈ విషయాన్ని కార్మిక సంఘాల నాయకులు తమలో తాము సంప్రదించుకొని ఏకగ్రీవ నిర్ణయానికి వస్తే, దీనిపై ప్రభుత్వం ఖరారు నిర్ణయం చేయడానికి ముందు వారి నిర్ణయాన్ని త్రైపక్ష కార్మిక స్థాయీ సంఘం ముందు ఉంచగలదని మంత్రి తెలిపారు.

మేనేజిమెంట్ బోర్డులలో కార్మిక ప్రాతినిధ్యాన్ని ప్రస్తావించి, రక్షణకు సంబంధించిన కొన్ని రకాల పరిశ్రమలు మినహా మిగతా పరిశ్రమలలో కార్మికులకు ప్రాతినిధ్యం ఇవ్వాలని ప్రభుత్వం నిశ్చయించిందన్నారు. దీనిని ఎంత ఉత్సాహంగా అమలు చేయడమన్నదే ప్రశ్న అన్నారు.

జాతీయం చేయబడిన బ్యాంకులలో ఉద్యోగులకు ప్రాతినిధ్యాన్ని గురించి మాట్లాడుతూ, ఇందుకు చట్టంలో అవకాశం ఉన్నదనీ, చర్య తీసికొంటున్నారనీ శ్రీ ఖాదిల్కర్ తెలిపారు.

పాలెం మృతుల సంఖ్య 70 కి పెరుగుదల

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 27 : మహబూబ్ నగర్ జిల్లా పాలెం గ్రామంలో మొన్న జరిగిన లారీ ప్రమాదంలో గాయపడినవారిలో ఒక ఏడు సంవత్సరాల బాలుడు నేటి ఉదయం మరణించడంతో మృతుల సంఖ్య 70 కి పెరిగింది.

ఈ బాలునికి మొదట వనపర్తి ఆసుపత్రిలో చికిత్స చేసి తరువాత నిన్న రాత్రి మహబూబ్ నగర్ ఆసుపత్రికి తరలించగా నేటి ఉదయం బాలుడు మరణించినట్లు ఇక్కడి పోలీసు ప్రధాన కార్యాలయానికి వర్తమానం వచ్చింది.

దినఫలం

మూలా నక్షత్రాలకు :— మే 28 శుక్రవారం మధ్యాహ్నం గం. 1—08 వరకు తిథి మంచిది కాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిది. 29 శనివారం మధ్యాహ్నం గం. 1.45 వరకు తిథి మంచిది. తరువాత మంచిది కాదు. సాయంత్రం గం. 7.09 వరకు నక్షత్రం మంచిది. తరువాత మంచిది కాదు.

శ్రవణాదులకు :— మే 28 శుక్రవారం మధ్యాహ్నం గం. 1.08 వరకు తిథి మంచిది కాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిది (సాయంత్రం గం. 5—43 వరకు ఉపయోగం మంచిదికాదు). తరువాత ఉత్పాత యోగం మంచిదికాదు. 29 శనివారం మధ్యాహ్నం గం. 1.45 వరకు తిథి మంచిది.

జన్మదినఫలం : మే 28— ఈ సంవత్సరం వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు సులువుగా నెరవేరతాయి గాని ఇతరుల నిమిత్తం శ్రమకు గురి కాగలరు. ఉద్యోగంలో మీ కృషిని అధికారులు గుర్తించగలరు. ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి. అప్పుడప్పుడు స్వల్ప అనారోగ్యం చేస్తుంది. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. విలాసయాత్రలు చేస్తారు. విద్యార్థులు సామాన్యంగా కృతార్థులు కాగలరు.

28 5.71 శుక్రవారం

ఈ సంవత్సరం 1893 జ్యేష్ఠ మాసం 7

మేషం

సామాన్యమైన పనులకు కూడా మీరు ఎంతో కృషి చేయవలసి వస్తుంది. దైవ కార్యాలు నెరవేరతాయి. బంధువులకు సహాయం చేస్తారు. అశ్వినీ నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృషభం

అధికారుల వలన జరుగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. కోర్టు వ్యవహారాలు బాగుంటాయి. రోహిణీ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటె బాగుంటుంది.

మిథునం

మీ ఆలోచనలు లాభదాయకంగా ఉంటాయి. ప్రయోజనంగల పరిచయాలు ఏర్పడతాయి. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. పునర్వసూ నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరము.

కర్కాటకం

ఈ దినం మీ కార్యక్రమాలు ఉదయం కంటె సాయంత్రం బాగుంటాయి. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. బంధు మిత్రులను కలుసుకుంటారు. ఆశ్లేషా నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటె బాగా ఉంటుంది.

సింహం

లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. ఆరోగ్యం బాగా ఉండదు. పుణ్య కార్యాలు చేస్తారు. మఘా నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కన్య

వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. నూతన విషయాలను తెలుసుకుంటారు. ఉత్తరా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

తుల

వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. అధికారుల వలన జరుగవలసిన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. దైవకార్యాలు నెరవేరతాయి. విశాఖా నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

వృశ్చికం

ఇదివరకు మీకు ఆందోళన కలిగించిన వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు. సంతోషకరమైన వార్తలను వింటారు. జ్యేష్ఠా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

ధనుస్సు

మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషికి ఆటంకాలు వస్తాయి. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. మూలా నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటె జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మకరం

మీకు ముమ్ముందు ఉపయోగించగల పరిచయాలు ఏర్పడతాయి. కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. ధనిష్ఠా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కుంభం

వ్యాపారంలో పోటీవారి పోటీ పెరుగుతుంది. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు కలుగుతాయి. మీరు అనుకోనిది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును. పూర్వాభాద్రా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మీనం

ఈ దినం మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. నూతన వ్యవహారాలు బాగుంటాయి. సంతానం నుంచి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. రేవతీ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

దెబ్బకు ఠా దొంగలముఠాలో రంగారావు, విజయశ్రీ

వై. వి. రావు గౌరవార్థం విందు

రివాల్వర్ రాణి నిర్మాత వై. వి. రావు, యూనిట్‌లోని కొందరు సభ్యులు వచ్చినప్పుడు విజయవాడ మనోరమలో ఒక ఇష్టాగోష్ఠి సమావేశం అసలైన ఇష్టాగోష్ఠి సభలాగే జరిగింది. పత్రికా రచయితలకు సమావేశానికి అధ్యక్షత వహించిన పూర్ణా అధినేత శ్రీ జి. కామరాజా నిర్మాత గురించి దర్శకుడు శ్రీ కె. వి. ఎస్. కుటుంబరావు గురించి ఫొటోగ్రాఫర్ దేవ్‌రాజా గురించి సందర్భోచితంగా అందజేస్తూ అల్పాహారవిందుతోపాటు గంటసేపు గోష్ఠిని కూడా సరదాగా పూర్తి చేశారు. వై. వి. రావు చిన్న నిర్మాతల ఇబ్బందుల గురించి మాట్లాడారు. 15 చిత్రాలకు పైగా అనుభవం డిటెక్టివ్ రచయితగా ఖ్యాతిగల రావు క్రయిమ్ చిత్రాలను సెక్స్ చిత్రాలని క్రయిమ్ చిత్రాలని పిలవడం కన్నా 'సెక్షన్' చిత్రాలని పిలిస్తే వాటికి గల ప్రతిష్ఠ పెరుగుతుందన్నారు. వాటికి 85 మంది నిర్మాతలు ఏ క్లాసు తారలతో పెద్ద పెట్టుబడి చిత్రాలు తీయలేరు వాళ్ళ వైవిధ్యం కోసం సెక్షన్ ప్రారంభించాలి. ప్రేక్షకులకు ఆనందం కలిగించే ఈ సెక్షన్ చిత్రాలు ఆ విధమైన అన్వేషణలోనే బయటపడుతున్నాయి. బావమరదులకు రోజులు పోవటంతో ఈ మాదిరి ప్రతిహారేచ్ఛ ప్రాతిపదికగా వచ్చే సాహస స్టంటు చిత్రాలకు మార్కెట్‌లో గిరాకీ ఏర్పడ్డదన్న వాదానికి శ్రీ కామరాజా కూడా మద్దతు ఇచ్చారు. దర్శకుడు కుటుంబరావు లోగడ ప్రసాదిస్తూ న డైరెక్టు చేసిన కుటుంబరావే. మన్మథ ప్రణాలు డైరెక్టు చేస్తున్నది కూడా ఆయనే. స్టంట్ చిత్రాలలో కావలిరా పనివాడితనం ఎంత ముఖ్యమో వారే చెప్పక్కర్లేదు. స్టంటు చిత్రాలలో మాత్రం వెంటాడే దృశ్యాలు, కలియబడి తన్నుకునే దృశ్యాలు మూడోవంతు భాగం దాకా ఉంటాయి. రివాల్వర్ రాణిని ఫొటోగ్రాఫ్ చేసిన ఎ. దేవ్‌రాజా కూడా గోష్ఠిలో పాల్గొన్నారు. విలేఖరులు వాతావరణం సహా అనేకాంశాలు చర్చించిన తరువాత అల్పాహారవిందు ఏర్పాటు చేసిన నవరంగ్ పబ్లిసిటీస్ శ్రీ కె. వెంకటేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

రాశి ...ంగారేలో మాలావిన్హా

బబితా, రణధీర్ కపూర్‌ల ప్రధానం

రాజకపూర్ పెద్ద కుమారుడు రణధీర్ కపూర్‌ను డబ్బూ అని ముద్దుగా పిలుస్తుంటారు. నటి బబితా, డబ్బూలు ప్రేమించుకున్నారు. మే 12వ తేదీన రాజకపూర్ వీరికి ప్రధానం జరిపించాడు. పెళ్ళి బహుశా డిసెంబర్ దాకా కాకపోవచ్చును.

మే 12వ తేదీనాడు యీ ప్రధానం లేక నిశ్చయ తాంబూలాల సంబరం చేయటానికి కారణం రాజకపూర్ వివాహమై 25 సంవత్సరాలైంది. డబ్బూ పుట్టి 24 సంవత్సరాలు పూర్తి అయినవి. ఈ ప్రధానానికి బొంబాయిలో ఉన్న రాజకపూర్ బంధువులు స్నేహితులందరూ పెద్ద సంఖ్యలో హాజరైనారు.

★ విడుదలైన చిత్రాలు ★

దెబ్బకు ఠా దొంగల ముఠా

నటీనటులు, ఎస్. వి. రంగారావు, శోభన్‌బాబు, విజయశ్రీ రాజబాబు, రాజనాల, ముక్కామల త్యాగరాజా కె. వి. ఆర్. ఆచార్య సంధ్యారాణి పుష్పకుమారి నాగేశ్వరి ప్రభృతిశ్రీ దేవి గారి మొదలగువారు స్టంటులు స్వామినాథన్ మాటలు జూనియర్ సముద్రాల సంగీతం టి. శంకర్, ఛాయా గ్రహణం ధుం. కన్నప్ప నిర్మాత డి. ఎం. నారాయణ డైరెక్టరు పురాణం ప్రభాకర్.

బందిపోటు దొంగల ఆదికాలం నుంచి గుర్రాలమీద వచ్చి, దాడులు చేస్తుంటారు. వాళ్ళ తుపాకులు పెట్టి జనాన్ని వాళ్ళ పారేసి దోచుకుంటారు. అటువంటి దొంగల గ్యాంగులలో పున్న గలగ అనే ఎస్. వి. రంగారావు భార్య బూతురు ఇద్దరిమీద ఒట్టు పెట్టుకున్నాడు అంతేత హత్యలు అత్యాచారాలు మానేసి "నీతి నిజాయితీలకు కట్టుబడి దోపిడీలు మాత్రం చేస్తుంటాడు. ఈ దొంగల గ్యాంగు ఒక ఇంటిని దోచుకొని ఇంట్లోవాళ్ళను చంపేస్తారు. గంగూ మాత్రం ఆ ఇంటిలో వున్న 8 సంవత్సరాల బాలుణ్ణి కాపాడి పోతాడు. గంగూను దొంగల ముఠా మోసంచేసి పోలీసులల చేతుల్లో పడేస్తుంది. గంగూ ఎలాగైనా దొంగలముఠా మీద కసి తీర్చుకోవాలనుకుంటాడు, అదే విధంగా గంగూచే రక్షింపబడిన బాలుడుకూడా ప్రతీకారేచ్ఛతో ప్రతాప్ అనే శోభన్‌బాబుగా పెరిగి పెద్దాడవుతాడు. ఇంటిలోగా గంగూ కూతురు బిజిలీ దిక్కుమాలినదై, మొండిదై, అల్లరి పిల్లగా అంబాడే వేగంతో తులంగాణా భావంతో పెరుగుతుంటుంది. బిజిలీ—ప్రతాప్‌లు ప్రేమించుకుంటారు. దొంగలముఠాని గంగూ ప్రతాప్‌లు ఎలా ఎలా నాశనం చేసింది తరువాత స్టంటు శిల్పాన్ని విపులంగా చూపెడుతాయి. దొంగలుగా ముక్కామల, రాజనాల, త్యాగరాజ లాంటి ఆరితేరిన నటులు నటించారు. చిత్రంలో సభిజలిగా విజయశ్రీ అంబాడేవేగంలో కొన్ని నృత్యాలు చేసింది. ఇవిగాక విజయశ్రీ, జ్యోతిలక్ష్మి, సంధ్యారాణి కూడా నృత్యాలు చేశారు. చిత్రం మొదటి అర్ధభాగంకన్నా రెండవ సగం ఫొటోగ్రఫీ విందుగా కొంతవేగాన్ని పుంజుకొని చకచక నడిచింది. సాధారణంగా స్టంట్ చిత్రాలుకన్నా ఈ చిత్రంలో పాటల సంఖ్య కాస్త ఎక్కువగా వున్నది. రాజబాబు సంధ్యారాణి చేసిన హాస్యం బూతులు ప్రత్యేకంగా వస్తుంతుంది. శోభన్‌బాబు హుషారుగా నటించాడు. రంగారావు గంగూగా ఆ తరువాత పేరు మార్చుకుని దైవాసీసంగా తన సహజ ధోరణిలో గంభీరంగా హుందాగా నటించాడు. స్టంట్‌లు స్వామినాథన్ కొన్ని చోట్ల కొత్త పద్ధతిలో చూపెట్టాడు. హోలీ పండుగ పాట సహా నృత్యాల పాటలన్నీ హుషారుగా వుంటాయి.

కాని అసలు చిత్రం వేగానికి ఇవి అడ్డొందిని. కూడా కలిగించే ప్రమాదం లేకపోలేదు. స్టంట్ చిత్రాలకు ప్రత్యేకాదరణ లభిస్తున్న ఈ తరుణంలో బైటలేకు మంచి విలువగల ఈ చిత్రాన్ని అభిమానులు ఆదరించగలరు. జ్యోతివారు విజయవాడ రాజకుమారిలోను తదితర కేంద్రాలలోను దీనిని విడుదల చేశారు.

సిసింద్రీ చిట్టిబాబులో శోభన్‌బాబు

తిండిపోతు రాములో శివాజీగణేశ్

హోలీ ఆయీరే

హోలీ రోజున టాగూర్ గోపాల్‌సింగ్ కుమారుడు అదే దివానంలో పని చేస్తున్న మంగల్‌సింగ్ కూతురు సుహాగిని వలలో వేసుకుని ఆమెను దగా చేయటంతో ప్రారంభమైన హోలీ అయీరే కథ ఆ తరువాతి తరం ప్రేమ వ్యవహారంతో ముగుస్తుంది.

చిన్నటాగూర్ మోసంతో గర్భవతి అయిన తన కుమార్తెను యింటి కోడలుగా చేసుకొమని మంగల్ గోపాల్‌ని అడుగుతాడు. గోపాల్ ఆతణ్ణి తన్ని తగిలేస్తాడు. మంగల్‌టాకుర్ కొడుకు సమరద్దగ్గిరకు పోయి తన బిడ్డని చేపట్టమని అడుగుతాడు. ధుర్జణ పెద్దదై కొట్లాటలో సమద్ మరణిస్తాడు. మంగల్‌కి యావజ్జీవ కారాగారశిక్ష పడుతుంది. మంగల్ భార్య ... ప్రమాదంలో మరణిస్తుంది. సుహాగిని చిన్నారి తమ్ముడు చేర్చి పోతారు. సుహాగి పేమలతగావారి అప్పటికప్పుడు ఆనాటి కొడుకును పెద్దవాణ్ణి చేసి 'సర్పం'గా ప్రతుకుతూవుంటుంది. వినిహారుగా తప్పిపోయిన మంగల్ సింగ్ కొడుకు మరొక వ్యాపారి యింట పెద్దవాడై డాక్టరవుతాడు. ఆ డాక్టర్ ప్రకాశ్ టాగూర్ గోపాల్ కూతురు సునీతా ప్రేమించుకుంటారు. కల్తీ మందుల వ్యాపారి తన కొడుకు కోసరం యీ ప్రేమను పెళ్ళిని భగ్నం చేయాలనుకుంటాడు. కాని కథాంతాన విడిపోయిన టాగూర్ కుటుంబాలు రెండూ కలుసుకుంటాయి.

శంకర్‌భాయీభట్ విజయభట్‌లు నిర్మించిన యీ రంగుల భారీ చిత్రంలో అన్నిఅంగాలు సమకూర్చినది యింపుమించు భట్‌లే. డైరక్టరు హర్షకుభట్. చిత్రంలో పుష్టికరమైన పాత్రలున్నాయి. సుహాగి అలియాస్ హేమలతాదేవి పాత్ర కీలకమైనది. మాలాసిన్హా తన అనుభవంతో యీ పాత్రలో జీవించింది. మంగల్‌గా బలరాజసహానీ, రెహమాన్ గోపాల్ టాగూర్‌గా పోటీ పడి నటించారు. ప్రేమేంద్ర, కుముద్ చుగానీ రెండో తరం. ప్రేమికులుగా పరిమితమైన పరిధిలో చక్కగా వున్నారు. మాలాసిన్హా కుమారునిగా సబ్ ఇన్‌స్పెక్టర్‌గా శతృఘ్నసిన్హా మంచి నటన ప్రదర్శించాడు. హాస్యం రాజేంద్రనాథ్ జానకీదాస్‌లు చేశారు. విలన్ అంతా కన్హాయి లాల్ సొంతం. ఆద్యంతం కనబడేపాత్రలో కన్హాయిలాల్ యింకా పాత శక్తి సామర్థ్యాలు ఉడిగిపోలేదనిరూపించాడు. కల్యాన్‌జీఆనంద్‌జీల సంగీతంలో పాటలన్నీ యింపుమించు పాపులర్ అయినవే. ముఖ్యంగా కిషోర్ పాడిన లాటరీపాట అందరూ ఎరిగినదే.

చిత్రంలో అద్భుతంగా వున్నది సంభాషణలు ప్రకెడిట్‌కుమర్‌జాలాబాదీ. ఫొటోగ్రఫీ:

తీఫ్ ఆఫ్ బాగ్దాద్‌లో హెలెన్

ప్రపిన్‌ఛట్. ఈ చిత్రాన్ని గిరీష్ ఎంటర్‌ప్రయిజెస్ వారు విజయవాడ శ్రీనివాసలోను యితర కేంద్రాలలోను విడుదల చేశారు.

—కృష్ణానంద్

మా "ఇలవేల్పు"

కామాక్షి ఏజెన్సీవారు నిర్మించిన మా ఇలవేల్పు చిత్రం విడుదలకు సన్నాహాలు జరుగుతున్నాయి. దర్శకుడు బి. వి. ఆర్. శేషగిరి రావు నటీనటులు కె. ఆర్. విజయ రామకృష్ణ, పద్మనాభం, నాగభూషణం, ఛాయాదేవి, ముక్కామల, పొట్టి ప్రసాద్, సంగీతం జి. కె. వెంకటేశ్, శ్రీ కృష్ణ వెలుగులు.

ఆజ్ కీ తాజా ముస్కాన్

"పన్నీంకా సౌదాగర్" నిర్మించి హేమమాలిని చిత్ర రంగంలో ప్రవేశపెట్టిన శ్రీ బి. అనంతస్వామి ఎం.ఏ. బి.ఎల్. ఇన్ట్వన్ కలర్‌లు నిర్మించిన హిందీ చిత్రంలో హేమమాలిని, అజయ్ సహాని, ఓం ప్రకాశ్‌తోపాటు పద్మిని, వ్ర వాణ్మాన్, కిశోర్ కుమార్‌లు కూడా నటించారు. దర్శకుడు. పి. మాధవన్ బి. ఏ., సంగీతం కల్యాన్‌జీ ఆనంద్‌జీ.

"కేడీలకు కేడి"

డబ్బు పాపిష్ఠిది. అందుకే దాన్ని పాపిష్ఠి హిరణ్యాయ నమః అన్నారు అనుభవజ్ఞులు. ప్రేమలూ అనురాగాలూ ఆప్యాయతలు, అభిమానాలు అన్నిటినీ సమూలంగా నాశనంచేసేశక్తి ఆ డబ్బుకే వుంది. శరవణ చిత్రవారు ద్వితీయ కానుకగా సమర్పిస్తున్న కేడీలకు కేడి చిత్రం ఇదే ఇతివృత్తం ఆధారంగా నిర్మించబడింది.

ఇందులో యల్. విజయలక్ష్మి, నాగేష్ జయశంకర్‌లతోపాటు రామదాస్, అశోకన్, తంగవేలు, మాధవి, కె. బి. సుందరాంబాల్ మొదలగు ప్రముఖతారాగణం తో... ...ప్రాంతవాసులు ... ... సమకూర్చారు. బి. గోవిందం సంగీతాన్ని సమకూర్చగా దర్శకుడు బంధు నిర్మాత, కుమారి రాణి పూర్ణచంద్ర బి. ఏ.



మారివస్‌లో తెలుగు చిత్రాల ప్రదర్శన: జరగబోతున్న ప్రతినిధి బృందానికి 18వ తేదీనాడు బొంబాయిలో ఏ.వి.ఎం.కు చెందిన ఎం. మురుగన్ వీడ్కోలు ఇచ్చిన దృశ్యం. శ్రీ మురుగన్‌తోపాటు చిత్రంలో రాజేంద్రప్రసాద్ అన్నపూర్ణ నాగేశ్వరరావు లున్నారు.

జంటనగరాల్లో చిత్రాలు

సంగం, సెలస్, అలంకార్: దెబ్బకు ఠా దొంగల ముఠా. వెంకటేశ, అప్సర, చిత్రాణి: రైతు బిడ్డ. బసంత్, రీగల్: సింగపూర్ హంతకులు. సుదర్శన్, రాజేశ్వర్: సుపుత్రుడు. శాంతి, సెలెక్టు: దసరాబుల్లోడు. కమల్, పారడైస్, అప్సరా: రివాల్వర్ రాణి. దీపక్: మట్టిలో మాణిక్యం. కమల్: వీరాభిమన్యు. అంజలి: అవకుశ. బాలాజీ చిత్రమందిర్: విచిత్ర సంసారం. సాగర్: బ్రతుకు తెరువు.

దిల్షాద్, స్కైలైన్, షెహ్, సుధ, కిష్వన్ సంగీత్: తేరే మేరే సప్నే. అలా, మనోహర్: నయా జమానా. అశోక్, లిబర్టీ, ఆషా, నటరాజ: మై సుందర్ హూ. రాయల్: పరాయిత్. రామకృష్ణ: ఆన్ మిలో సజనా. జమ్రుద్ కటీపతంగ్. సుభాష్: మహల్. రామకృష్ణ: మెకన్నాస్‌గోల్డ్. (70 ఎం. ఎం.)

విజయవాడలో చిత్రాలు

శ్రీనివాస: ఏక్ ఫూల్ దో మాలీ, శేషమహల్: విచిత్రదాంపత్యం, సరస్వతి: పట్టుకుంటే లక్ష, రాజకుమారి: దెబ్బకు ఠా దొంగలముఠా. మారుతి: ప్రమీలార్జునీయం. దుర్గాకళా మందిరం: రైతుబిడ్డ. రామా: రివాల్వర్‌రాణి. అలంకార్: పవిత్రబంధం. లక్ష్మీ: మట్టిలో మాణిక్యం. విజయ: దసరాబుల్లోడు. వినోదా: సుపుత్రుడు. జైహింద్: జీవితచక్రం. ఊర్వశి: మేలా. నవరంగ్: ఇన్విటేషన్ టు కిల్. లీలా: మారా ఆఫ్ ది వైల్డ్‌గీస్.

సావన్ కే గీత్

ఏ. జె. పిక్చర్స్ వారి సావన్‌కే గీత్ అనే చిత్రం ఆర్. భట్టాచార్య దర్శకత్వంలో త్వరత్వరగానే పూర్తి అవుతున్నది.

ఈ చిత్రంలో సంజీవకుమార్ రాజేలు నటిస్తున్నారు. సంగీతం లక్ష్మీకాంత్ ప్యారే

లండన్‌లో మే 29 నుంచి జరిగే వారం రోజుల ప్రపంచ రంగస్థల నటుల మహాసభలో పాల్గొనడానికి మే 21న హైదరాబాదు నుంచి వెళ్ళిన తెలుగు రంగస్థల నటుల బృందం వరుసగా శ్రీ పి. నాగభూషణం (సినీనటుడు) శ్రీ ఎ. ఆర్. కృష్ణ, కుమారి రత్నపాప, శ్రీ శ్రీరామశాస్త్రి శ్రీ డి. కె. రావు

రాధీ ఎంటర్‌ప్రైజెస్ (రిజిష్టర్డు) ...

సాహిత్య పోటీ 1 కి సొల్యూషన్

(1) నారాయణ P 40, (4) ... P 47 ... By ... (2) ... P 111, (9) ... P 91 ... By ... (3) ... P 39 (11) ... P 19 ... By ... (5) ... P 65 (8) ... P 118 ... By ... (6) ... P 26 (7) ... P 35 ... By ... (10) ... P 70 ... By ... (12) ... P338 ... By ... సాహిత్యపోటీ— 2 లో (7 కూపన్లు మాత్రమే) పోటీ చేసి రు. 11,500 గెలువండి. ఎంట్రీ ఫారములకు, వివరములకు వెంటనే 30 పైసలు పోస్టలు స్టాంపులు పంపుతూ వ్రాయండి

శ్రీ కళ్యాణాంజ

1.9.28 ...

...

జూన్ 4వ తేదీన విడుదల చేద్దామనుకొన్న మా రంగుల చిత్రాన్ని జూన్ 10వ తేదీన విడుదల చేస్తున్నందుకు మన్నించాలి!

సుందర్‌లాల్ నహతా సమర్పించు

SS శ్రీకాంత్ & శ్రీకాంత్ ఇంటర్‌ప్రైజెస్ వారి

సతీ అనసూయ

ఈస్ట్‌మన్ కలర్

దర్శకత్వం: బి.ఎ. సుబ్బారావు

సంగీతం: ఆదినారాయణరావు

రాజశ్రీ రిలీజ్

MOULIS

సుగంధమైన స్పెన్సర్స్ చుట్టలు

పాలిథిన్ సంచులలో, గాలిపోకుండ ప్యాక్ చేయబడినవి.

స్పెన్సర్స్ చుట్టలనే వాడండి.

తయారుచేయువారు: స్పెన్సర్ అండ్ కో. లిమిటెడ్

ప్రణాళికా సంఘం హోదా

తగ్గించబోమని మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం వివరణ

న్యూఢిల్లీ, మే 27 : ప్రణాళికా సంఘం హోదాను తగ్గించే సమస్యలేదని ప్రణాళికా మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నిన్న లోక్ సభలో స్పష్టీకరించారు.

శ్రీ త్రిదిబ్‌కుమార్ చౌధురి ప్రశ్నకు ఆయన సమాధానం చెప్పారు. మంత్రివర్గానికి ఆర్థిక సంఘంగా పని చేస్తుందా లేక ప్రణాళికా మంత్రికి సలహా యిచ్చే సంఘంగా వ్యవహరిస్తుందా అని శ్రీ త్రిదిబ్‌కుమార్ చౌధురి ప్రశ్నించారు.

ప్రణాళికా సంఘం మంత్రివర్గం ఆర్థిక వ్యవహారాల సంఘం మాత్రమే కాదని, రాష్ట్ర ప్రభుత్వాలు సహా యావత్తు దేశానికి సంబంధించిన సంఘమని మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం సమాధానం చెప్పారు. హోదాను అలాగే ఉంచడం జరిగిందన్నారు.

కేవలం ప్రస్తుతం చేయదలచిన మార్పు వ్యక్తులలో మార్పేనా లేక సంఘం స్వరూప స్వభావాలలో మార్పా అని శ్రీ ఎస్. ఎన్. మిశ్ర ప్రశ్నించారు.

లోగడ సంఘం సభ్యులను రాజీనామా చేయవలసిందిగా కోరినమాట వాస్తవమేనా అని కూడా ఆయన అంతకు ముందు ప్రశ్నించారు. మంత్రికి ఆయనకు మధ్య రభస జరిగింది.

ప్రఖ్యాత నాటక రచయితలు షేక్స్‌ఫియర్, కాళిదాసు లిద్దరే! రష్యాలో రెండు మెడిసిన్ సీట్లను పొందింది శాంతా ఒక్కటే!!

లేబరేటరీ, హాస్టలు వసతులు గలవు. అన్ని క్లాసులలో 60 శాతం పైగా ఉత్తీర్ణత. మెట్రిక్, పి. యు. సి., ఇంటర్, 10వ తరగతి, మెడికల్ ప్రవేశ పరీక్షలకు శిక్షణ పునఃప్రారంభం : జూన్ 3 ఉచిత ప్రాస్పెక్టసుకై 20 పై పోస్టేజి పంపండి.

ఫోన్ : 21522 శాంతా ట్యుటోరియల్ కాలెజి, బ్రాడీపేట, గుంటూరు.2

903 మంది విద్యార్థులు, 41 మంది ఉపాధ్యాయులు గల సంస్థ.



శ్రీ సరస్వతి పిక్చర్ పాలెస్	....	విజయవాడ
సరస్వతి పిక్చర్ పాలెస్	....	గుంటూరు
అలంకార్ థియేటర్	....	విశాఖపట్నం
మినర్వా టాకీస్	....	రాజమండి
పాలెస్ టాకీస్	....	కాకినాడ
శ్రీనివాస మహల్	....	నెల్లూరు
శ్రీ రత్నా టాకీస్	....	తెనాలి
శ్రీ కేసరి పిక్చర్ పాలెస్	....	ఏలూరు